అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 82 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం 28 డిసెంబర్ 2025




- మంత్రి సీతక్క అప్రతిహత ప్రస్థానం
- తుపాకీ పట్టిన చేతులతోనే పేదల కన్నీళ్లు తుడిచిన వైనం
- నక్సలైట్ నుంచి మంత్రి వరకు అసాధారణ ప్రయాణం
- నిరాడంబరతకు మారుపేరు మన సీతక్క

## అడవి బిడ్డ..

# జన హృదయ విజేత



(అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్/ములుగు:
అడవిలో పుట్టి, అడవి బాట పట్టి, తుపాకీ చేతబట్టి రాజ్యాధికారం కోసం పోరాడిన ఒక విప్లవకారిణి.. నేడు అదే రాజ్యాంగం సాక్షిగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జన హృదయాలను ఏలుతున్నారు. ఆమె మరెవరో కాదు, ములుగు ముద్దుబిడ్డ, తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.

**ఆయుధం వదిలి.. అక్షరమే ఆయుధంగా**

సీతక్క రాజకీయ ప్రస్థానం ఒక సినిమాను తలపిస్తుంది. చిన్నతనంలోనే సామాజిక అసమానతలపై తిరుగుబాటు చేసి జనశక్తి నక్సలైట్ గ్రూపులో చేరారు. అయితే, తుపాకీతో మార్పు రాదని నమ్మి, ప్రభుత్వానికి లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. లొంగిపోయిన తర్వాత కూడా పట్టుదలతో చదువుకుని, న్యాయశాస్త్రంలో పట్టా పొంది, చివరకు పీహెచ్‌డీ కూడా పూర్తి చేయడం ఆమె అకుంఠిత దీక్షకు నిదర్శనం.

**రాజకీయ ప్రస్థానం**

ఓటమి ఎదురైనా.. వెనకడుగు వేయని ధీర 2004లో టీడీపీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు.2009లో తొలిసారి ములుగు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్‌లో చేరి, 2018 మరియు 2023 ఎన్నికల్లో వరుస విజయాలు నమోదు చేశారు.నేడు రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కీలకమైన శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

కరోనా వేళ 'నడిచే దైవం'

సీతక్క అంటే కేవలం ఒక రాజకీయ నాయకురాలు కాదు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే తోబుట్టువు. కరోనా కష్టకాలంలో లాక్‌డౌన్ సమయంలో ప్రభుత్వం కూడా వెళ్లలేని మారుమూల గిరిజన తండాలకు, అడవిలో ఉన్న గూడేలకు ఆమె స్వయంగా బియ్యం మూటలు భుజాన వేసుకుని వెళ్లారు. బురదలో నడుస్తూ, వాగులు దాటుతూ ఆమె చేసిన సేవలు యావత్ దేశం దృష్టిని ఆకర్షించాయి.

నేను అడవి బిడ్డను, నాకు కష్టం తెలుసు. నా ప్రజలు ఆకలితో ఉంటే నేను ఇంట్లో కూర్చోలేను అని సీతక్క అన్నారు.

**నిరాడంబర వ్యక్తిత్వం**

మంత్రి పదవిలో ఉన్నా, సీతక్క తన మూలాలను మర్చిపోలేదు. నేటికీ ఆమె గిరిజన గూడేల్లో ప్రజలతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేయడం, వారితో కలిసి డ్యాన్స్ చేయడం, వారి సమస్యలను ఓపికగా వినడం ఆమె ప్రత్యేకత. అధికారం తలకెక్కని అరుదైన నాయకురాలు ఆమె.స్ఫూర్తికి చిరునామా అణగారిన వర్గాల గొంతుకగా, ఆపదలో ఉన్నవారికి ఆశాదీపంగా సీతక్క ఎదిగారు. రాజకీయాల్లో విలువలు, సేవా దృక్పథం ఉంటే సామాన్యులు కూడా అసాధారణ శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె నిరూపించారు. అందుకే ఆమె కేవలం ములుగుకే కాదు, మొత్తం తెలంగాణకే 'పెద్దక్క'.



అక్షర విజేత



# జగదేవపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన -గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన జగదేవపూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆదివారం రోజు గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదేవపూర్ మండలంలోని సర్పంచుల అందరీ ఆమోదంతో జగదేవపూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
జగదేవపూర్ మండలం సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి.పోసానిపల్లి రాజు. ప్రధాన కార్యదర్శి చెక్కల పరమేశ్వర్ కార్యదర్శులు, జురు స్రవంతి వెంకటేశం, రజిత మల్లేశం.
క్యాషియర్ కనకయ్య సలహాదారులు రజిత పరశు రాం.
ప్రచార కార్యదర్శి క్యాసారం కుమార్. కార్యవర్గ సభ్యులుగా
బత్తిని రాజు గౌడ్ దిన రాజలింగం



మౌనిక ముత్యం రజిత అశోక్
జ్యోతి మహేష్ సంధ్య శ్రీనివాస్ ల ను ఎన్నుకోవడం జరిగింది. జగదేవపూర్ మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి
ఈ కార్యక్రమంలో జగదేపూర్ మండలం పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, కొండపోచమ్మ టెంపుల్ మాజీ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు బట్టు సుధాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు నరేష్ గుప్తా,యాదవ రెడ్డి ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్,మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, జగదేపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు భూమయ్య, మండల మాజికో ఆప్షన్ ఎక్బాల్, మాజీ ఎంపీటీసీ కావ్య దర్గయ్య, నాయకులు ఐలేని, మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ యువకులు.

**బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి స్వాగతించిన మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
కాగజ్ ఘట్ గ్రామానికి చెందిన యువకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని కాగజ్ ఘట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన యువకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) సమక్ష్మలో చేరారు. పార్టీలో చేరిన యువకులను టిఆర్ఎస్ కండువా కప్పి స్వాగతించారు.



## రైతుల శ్రమదానంతో పంటచేల రోడ్లకు మరమ్మతులు..



అక్షరవిజేత మామడ: మండలం కోరిటికల్ గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి పోవడానికి రహదారి సక్రమంగా లేకపోవడంతో వారి సొంత ఖర్చులతోని రోడ్లుకు మరమ్మతులు చేపట్టడం జరిగింది.. గతంలో ప్రభుత్వాలు చేలలోకి పోవడానికి రహదారుల నిర్మిస్తామని హామీ ఇచ్చినా కానీ ఇంతవరకు హామీలు అమలుచేయక రైతుల తీవ్ర ఆవేదన చెంది తమ సొంత కష్టముతో వారి పంటచేల రోడ్లకి మరమ్మత్తులు చేపట్టడం జరిగింది.ఎవరో వస్తారని ఎదురుచూపులు చూసి విసిగిపోయి స్వంత ఖర్చులతో అన్నదాతలు చేసినకృషి అభినందనీయం.



## ఉపాధి హామీ మహాత్మా గాంధీ పేరును తొలగింపుకు కాంగ్రెస్ పార్టీ నిరసన



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగింపుకు నిరసన
పెద్దశంకరంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, సీనియర్ నాయకులు నారాగౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2005 సెప్టెంబర్ 05 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపూర్ జిల్లా బండపల్లి గ్రామంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి దేశంలో పేద ప్రజలు పట్టణాలకు వలసలు అరికట్టడానికి మహా గొప్ప పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ పథకం ద్వారా లక్షలాది పేద ప్రజలకు ఉపాధి కల్పించబడింది ఈరోజు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ పేరు తొలగించి జాతికి అవమానం చేసే విధంగా ఉందని తెలిపారు అందుకు నిరసనగా వెంటనే మహాత్మ గాంధీ పేరు కొనసాగించాలని కాంగ్రెస్ మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## ఏసీపీ నర్సింలు, జడ్జి స్వాతికి ముక్కోటి ఆహ్వానం అందజేసిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

**-ఉత్తర ద్వారా దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం**






అక్షర విజేత గజ్వేల్:
భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను ఆదివారంనాడు గజ్వేల్ ఏసీపీ నర్సింలు కి,జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ కి అందజేశారు.భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు, జడ్జి స్వాతి గౌడ్ మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి ఆహ్వాన అందడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అని కొనియాడారు. అందరిని దైవ భక్తిలో పాల్గునేలా చేస్తు వారికీ ముక్తి మార్గాన్ని చూపించడం అభినందనీయమన్నారు. ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శనం భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు.

## ఆర్థిక చేయూత ఫౌండేషన్ చైర్మన్‌గా పోయిల రమేష్ నియామకం

**-ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు**



అక్షర విజేత గజ్వేల్:




ఆర్థిక చేయూత ఫౌండేషన్ ప్రారంభం అయ్యి నేటికి 5సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నేటికి 100కుటుంబాలకు పైగా ఆర్థిక సహాయం చేశామని రానున్న రోజుల్లో అనేక నిరుపేద కుటుంబాలకు, అనాథలకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసుకున్న కమిటీలో ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఫౌండర్ గా దుబ్బాసి రమేశ్, ఆర్థిక చేయూత ఫౌండేషన్ చైర్మన్ గా మర్కూక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన పోయిల రమేశ్, ఉపాధ్యక్షులు మస్కూరి స్వామి, కార్యదర్శి బచ్చలి బాబు, గౌరవ అధ్యక్షులు పొన్నాల కుమార్,గుర్జకుంట రామస్వామి ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్థిక చేయూత సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మాకు సహకరిస్తున్న ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని తెలిపారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**అధ్యక్షులుగా జర్కొని బలరాజ్, జనరల్ సెక్రటరీగా ఎలామోని భాస్కర్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ముదిరాజ్ సంఘంలో ఆదివారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా జర్కొని బలరాజ్, ఉపాధ్యక్షులుగా సొప్పరి శ్రీరాములు, జనరల్ సెక్రటరీగా ఎలామోని భాస్కర్, కోశాధికారిగా పూజారి కుమార్ నియమితులయ్యారు. ఇబ్రహీంపట్నం ముదిరాజ్ సంఘం సభ్యులు, గౌరవ అధ్యక్షులు సలహాదారులు సమక్షంలో నూతన బాడీ ఎన్నుకున్నారు.



# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

అక్షర విజేత. వెంకటాపురం.నూగురు
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్. వయస్సు 33 స%శీ%,, అతను గత కొంతకాలంగా మూర్చ వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 గం సమయంలో గ్రామస్తులతో కలిసి వారి గ్రామ శివారులో ఉన్న గోదావరిలో కోరే గడ్డ సమీపంలో ఉన్న నీటిమడుగులో చేపలు పట్టడానికి వెళ్లగా నవీన్ నీటిలో దిగగానే అకస్మత్తుగా ఫిట్స్ రావడంతో మోకాళ్ళ వంటి నీటిలో పడిపోయి చనిపోయినాడని మృతుని భార్య బొగ్గుల మౌనిక ఫిర్యాదు చేయడం జరిగింది. వెంకటాపురం ఎస్ఐ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## వార్డుసభ్యులుగా గెలుపొందిన మిత్రులకు సన్మానం...

అక్షరవిజేత మామడ: ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా ఎన్నికైన మండలం లోని పొన్కల్ గ్రామానికి చెందిన రాజశేఖర్,కమల్కోట గ్రామానికి చెందిన భూమేష్ లను క %బాజ% (2006-07)మిత్రబృందం కలిసి సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయాల్లోకి ప్రవేశించి మొదటిప్రయత్నం లోనే వార్డు సభ్యులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని అభివృద్ధి పనులు చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



# కబ్జా కోరలలో జంగం కుంట.

**-అడ్డుకున్న ఎంపీ పటేల్ గూడ వాసులు.-ఏ మాత్రం పట్టించుకోని ప్రభుత్వ అధికారులు.**

**-కబ్జాకు గురవుతున్న జంగం చెరువుని కాపాడుకుంటే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
నిత్యం కబ్జాకు గురవుతున్న జంగం కుంటను కాపాడాలంటూ ఎంపీ పటేల్ గూడ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మంగళపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 96 జంగం కుంట చెరువు ఉంది. జావీద్ అనే ముస్లిం వ్యక్తి ఈ జంగం కుంట చెరువును రోజు కొంచెం కొంచెం చదును చేస్తూ, చెరువు కట్టను ధ్వంసం చేసి, చెరువులో మట్టిని పోస్తున్నారని తెలిసి శనివారం చదును చేసే సమయంలో ఎంపీ పటేల్ గూడ ప్రజలు అడ్డుకోవడంతో అక్కడి నుండి వెను తిరిగి పోయారు. గతంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రభుత్వ భూమిగా గుర్తించి ఏర్పాటు చేసిన బోర్డులను సైతం ఏమాత్రం లెక్క చేయకుండా తొలగించి చదును చేయడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ గుండ్ల నరసింహ మాట్లాడుతూ... మంగళ్ పల్లి సర్వేనెంబర్ 96 లో 4 ఎకరాల 34 గుంటలు జంగం కుంట చెరువు ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉందని, అలాగే పక్కనే ఉన్నాయి సర్వేనెంబర్ 84 లో 35 గుంటల



ప్రభుత్వం భూమి ఉందని ప్రభుత్వం గుర్తించి గతంలో బోర్డులు పాతింది అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేసిన ఏమాత్రం లెక్కచేయకుండా ముస్లిం వ్యక్తులు ఈ భూమి తమదని గుట్టుచప్పుడుగా చదును చేసి చెరువును కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని జంగం కుంట చెరువును కబ్జా కోరల్లో నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువు కట్టను ముస్లిం వ్యక్తి వచ్చి కట్టను జేసీతో తొలగిస్తున్నాడు అని శనివారం మధ్యాహ్నం మాకు తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి మున్సిపల్ అధికారులకు తెలుపగా ఒక వార్డ్ బాయ్ వచ్చి అతను మేము అందరం కలిసి చెరువులు కబ్జా నుండి రక్షించడం జరిగిందని ఈ చెరువును, చెరువుకు వచ్చే కాలువను కబ్జా కోరల నుండి కాపాడాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ సిపిఎం నాయకులు తులసిగారి నరసింహ, తులసిగారి అశోక్, కళ్లెం సాయి గౌడ్, పట్నం శివయ్య, తులసిగారి జగన్, సాయిగూడెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మంచాలలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవవేడుకలు.

**-ఉపాధిహామీ పథకం పేరుమారుస్తూ గాంధీ ఫోటో తొలగించడం సరైన పద్ధతి కాదు.**

**-మంచాల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయి అని జాతీయ ఉపాధిహామీ పథకం పేరుమారుస్తూ మహాత్మా గాంధీ ఫోటో తొలగించడం సరైన పద్ధతి కాదు అని మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ లు అన్నారు. మంచాల మండలం మంచాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ ఉపాధిహామీ పథకం పేరు మారుస్తూ మహాత్మాగాంధీ చిత్రాన్ని తొలగించడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మంచాల మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కక్ష గట్టి భారతదేశం కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రాణత్యాగం చేసిన మహాత్మాగాంధీ చిత్రాన్ని ఉపాధి హామీ పథకంలో నుండి తొలగించడం సరైన పద్ధతి కాదు అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మాగాంధీ చిత్రాన్ని పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ఇతర రాష్ట్రాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందాయి అన్నారు. ఎంతోమంది నేతలు ప్రధాన మంత్రులుగా పాలన కొనసాగించి భారతదేశాన్ని ఎంతో అభివృద్ధి చేసి పేదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదప్రజలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని పేద ప్రజలు ఎప్పటికీ మరువలేరుఅని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో



కాంగ్రెస్ పార్టీ పాలన ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం ప్రజాపాలన కోన సాగుతుంది అన్నారు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ పందుల లింగం గౌడ్, వార్డు సభ్యుడు జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి కిషన్ రెడ్డి, నీళ్ల కృష్ణ ముదిరాజ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రావుల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్ధిక సాయం అందించిన గ్రామ సర్పంచ్

**-: గ్రామ సర్పంచ్ .లావణ్య కృష్ణారెడ్డి**





పుల్కల్ ప్రతి నిధి)
సంగారెడ్డి డిసెంబర్ 28:-పుల్కల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో చాకలి నాగమ్మ అనే మహిళ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పుల్కల్ గ్రామ సర్పంచ్ చిరంజీవి లావణ్య కృష్ణారెడ్డి గత ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్క పనిని నెరవేరుస్తానని వాగ్దానం చేసిన లావణ్య కృష్ణారెడ్డి దురదృష్టకరంగా చాకలి నాగమ్మ అనే మహిళ మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలకు 5000 రూపాయలను నగదుగా వారి కుటుంబ సభ్యులకు వారి సమక్షంలో అందజేశారు. పుల్కల్ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న కూడా నేను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాను వారికి ఆర్థిక సహాయం కాకుండా కూడా ఇంకా ఏ విధంగా అయినా కూడా ఎల్లపుడు వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడానికి ఉంటానని వారు అన్నారు. పుల్కల్ గ్రామ అభివృద్ధి చెయ్యాలని ఉద్దేశంతో రాజకీయాలకు వచ్చి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గ్రామ ప్రజలు మన్ననలు పొంది వారి ఆశీర్వాదంతో గ్రామ సర్పంచిగా గెలుపొందారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ ప్రజల సమస్యలను వెనువెంటనే పరీక్షించే దిశగా తోడ్పడతానని అన్నారు.. గ్రామంలో కొన్ని దుష్టశక్తులు మా పనులకు అడ్డంకులు కలిగించిన కూడా వాటిని లెక్కచేయకుండా ప్రజల శ్రేయస్సు కొరమే మేము పని చేస్తామని అన్నారు. మన గ్రామ అభివృద్ధి మండలంలోని కాకుండా అందోల్ నియోజకవర్గం లోని కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అభివృద్ధి పదంలో నిలబడి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఈ రాజకీయాల్లోకి వచ్చినామని వారు అన్నారు. పుల్కల్ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మేము ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి ఆయా పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన చెక్కల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ యువకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్,గ్రామ పెద్ద మనిషి ఇస్తారీ,ఉప పెద్ద మనిషి రామచంద్రం, గ్రామ పెద్దలు యువకులు ఇస్తారీ,ఎల్లేష్, నర్సింలు,నారాయణ,కృష్ణ, రాజు,బాల్ రాజు, కృష్ణ,రమేష్, పాండు, వార్డు సభ్యులు కృష్ణ, నర్సింలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

నారాయణఖేడ్:)
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 51 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే లక్ష్యంగా అయ్యప్ప సేవ సమితి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రక్తదాన శిభిరంకు సహాయ సహకారాలు అందించిన నాగిరెడ్డి, సుశీల మాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓం ప్రకాష్, అలాగే పాండు గురు స్వామి, మధుసూదన్ రెడ్డి గురు స్వామి,సంజయ్ ప్రసాద్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, భూమయ్య గురుస్వామి,దత్తు గురుస్వామి, సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి, నాగిరెడ్డి,మదన్ లాల్ తదితర గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు

## ఉపాధిహామీపథకంలో గాంధీ పేరు తొలగించడం పై

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన

రాయికోడ్ 28 డిసెంబర్)
పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై కేంద్రం ప్రభుత్వం వైఖరికి నిరసనగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాయికోడ్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటలతో పీఎం డౌన్ డౌన్,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



రాయికోడ్ 28డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఆత్మీయులు,శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా అంజి రాయికోడ్ లో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడిని దర్శించుకుని స్వామివారి ఆశీసులు తీసుకున్నారు అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు మహబూబ్ పాటిల్, తమ్మలి రాజు,ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తదితరులు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొట్టేలా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువనేత సూర్య ప్రకాష్ రెడ్డి

ప్రతినిధినాగల్ గిద్ద)
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామంలో మాస్టర్ జగన్ శిరీష లా ముద్దుల కుమాన్ని తొట్టేలా కార్యక్రమం ఘనంగా జరిగింది.మాస్టర్ జగన్ పిలుపు మేరకు బి ఆర్ ఎస్ పార్టీ యువనేత సూర్య ప్రకాష్ రెడ్డి తొట్టేలా కార్యక్రమంలో పాల్గొని శిశువును ఎత్తుకొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరి దామర్ గిద్ద గ్రామ సర్పంచ్ మల్గే రాజు,మాస్టర్ చంద్రకాంత్, టేకూరు ఉప సర్పంచ్ బి. నర్సిములు, గంగాపూర్ మాస్టర్ నర్సింలు, మాస్టర్ శంకర్, టెంట్ హౌజ్ యజమాని రఘునాథ్, విజయ్ కుమార్, గౌతమ్, పెన్ గన్ న్యూస్ రిపోర్టర్ లక్ష్మణ్, బంధువులు, మిత్రులు పాల్గొని విజయవంతం చేసినారు.



# వికలాంగుల జీవనోపాధి హక్కుపై దాడి చేసేందుకు విబి జి రామ్ జి బిల్లు రద్దు కోసం ఉద్యమం



హైదరాబాద్)
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ %-% రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 విబి జి రామ్ జి బిల్లు వికలాంగుల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని, కేంద్రం తీసుకువచ్చిన బిల్లు రద్దు అయ్యే వరకు ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్రఅధ్యక్షులు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హేచ్చరించారు.ఆదివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అర్ టి సి ఎక్స్ రోడ్ వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జి రామ్ జిబిల్లు పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్బంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు 150 ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించెందుకు ఉపాధి హామీ పథకం వచ్చిందని అన్నారు.దేశ వ్యాప్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6,38,088 మంది వికలాంగులకు ఈ పథకం కింద ఉపాధి కల్పించబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికలాంగ కార్మికులకు జీవనోపాధిని మరింతగా కోల్పోయేలా చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వికలాంగుల ను తీవ్రమైన పేదరికంలోకి నేడుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో... మందికి పని కల్పించరానిఅన్నారు. నరేగా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు 90:10 గా ఉందని, కొత్త బిల్లు ప్రకారం 60:40 శాతంగా నిధులు కేటాయించి ఖర్చు చేయాలని పేర్కొనడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపేదిగా ఉందని అన్నారు. కొత్త చట్టం ప్రకారం వికలాంగులకు పని దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.చట్ట బద్ధంగా పని కల్పించాలని చట్టం ఉన్నప్పుడే వికలాంగులకు నిధుల కొరత, పని నిరాకరణ, డిజిటల్ హాజరు వ్యవస్థలు మరియు పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన వికలాంగులలో పని చేసే వారి సంఖ్య తీవ్రంగా తగ్గిందని అన్నారు.
ఈ బిల్లు 125 రోజుల పనిని అందిస్తుందనే వాదన పూర్తిగా తప్పుదారి పట్టించేదిగా ఉందని అన్నారు. ఉద్దేశపూర్వక నిధుల కొరత కారణంగా సగటున ఉపాధి 50 రోజుల కంటే తక్కువగా ఉందని అన్నారు.వికలాంగులను ఉపాధికి అర్హులైన కార్మికులుగా, సామర్థ్యం ప్రకారం పని చేయడానికి మరియు జీవనోపాధి రక్షణకు చట్టబద్ధంగా గుర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జి రామ్ జి బిల్లు వికలాంగుల హక్కును బలహీనపరుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికలాంగుల జీవనోపాధి, గౌరవం మరియు మనుగడకు ముప్పు కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.2016 వికలాంగుల




హక్కుల పరిరక్షణ చట్టం స్ఫూర్తికి భిన్నంగా విబి- జి రామ్ జి బిల్లు ఉందని అన్నారు.కొత్త చట్టం ప్రకారం జాబ్ కార్డ్స్ జారీ చేయడం, పని హక్కుగా ఉపాది వంటి అంశాల వలన రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వలన వికలాంగులకు అందుబాటులో ఉండే పని దొరికే అవకాశం లేకుండా పోతుందని అన్నారు.ఉపాధి హామీ పథకం సంక్షేమ పథకం కాదని, దేశంలో సామాజిక న్యాయాన్ని చట్ట బద్దంగా అమలు చేసిన ఒక్క చట్టమనే విషయాన్నీ కేంద్ర ప్రభుత్వం గమనించాలని అన్నారు. కొత్త చట్టంలో పని హక్కుకు వ్యతిరేకంగా ఉన్న అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు.వికలాంగుల జీవనోపాదిని దెబ్బతిసే విదంగా ఉన్న విబి జి రామ్ జి బిల్లు పత్రాలను డిసెంబర్ 30, 31తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉపేందర్, కాషాప్ప, మధుబాబు, అరిఫా, సహాయ కార్యదర్శులు జెర్మొని రాజు,నాగలక్ష్మి,బాలిశ్వర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కవిత,బాలయ్య,భుజంగారెడ్డి, చంద్రమోహన్, చందు,భాగ్యలక్ష్మి, షైన్ బేగం, ప్రకాష్, లలిత, దుర్గ, కుర్మయ్య,పార్వతి తదితరులు పాల్గొన్నారు


# వైభవంగా గోదాదేవి జయంతి ఉత్సవం



జహీరాబాద్, డిసెంబర్ 28:)
శ్రీ రంగనాథుడినే పతిగా భావించి తిరుప్పావై, నాచ్చియార్, తిరుమొళి వంటి అత్యద్భుతమైన కీర్తనలను రచించి తుదకు రంగనాథునిలో లీనమైన గోదాదేవి జయంతోత్సవాన్ని ఆదివారం నాడు స్థానిక హనుమాన్ మందిరంలో వైభవంగా జరిగింది. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్, మహేశ్వరి మహిళా సమాజ్, హనుమాన్ మందిర్ సంయుక్తంగా చేపట్టిన ఈ ఉత్సవంలో నిషిక అనే బాలికను గోదాదేవిగా అలంకరించి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శ్రీ వైష్ణవ సాంప్రదాయం లోని పన్నెండు మంది ఆళ్వార్ లలో ఏకైక మహిళ ఐన గోదాదేవి విశిష్టతలను కీర్తనలు ఆలపించారు. విష్ణుచిత్త అనే భక్తుడికి తోటలో తులసి చెట్టుకింద లభ్యమైన



బాలికయే గోదాదేవి అని, భగవంతుడినే భర్తగా భావించి ఆరాధించిన ఆళ్వార్ గా చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని కీర్తిస్తూ భక్తి గీతాలను భజించారు.భక్తులు కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో మునిగిపోయారు. అత్యంత



ప్రేమపూర్వకంగా జరిగిన గోదాదేవి జయంతి ఉత్సవాలలో మహేశ్వరి మార్వాడి సమాజ్ గోదాదేవి కీర్తనలు ఆలపించగా, హరేకృష్ణ మూమెంట్ బృందం శ్రీకృష్ణ కీర్తనలతో ఆహుతులను ఆకట్టుకొంది. అనంతరం హనుమాన్ మందిర్ లో భక్తులకు మహాప్రసాదాన్ని అందజేసింది.



## హుగ్గెల్లిలో ఘనంగా 152వ పల్లె సంకీర్తన

జహీరాబాద్, డిసెంబర్ 28)
జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 152 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుండి హరినామ సంకీర్తన చేస్తూ భక్తులు గ్రామ పురావీధుల్లో శోభాయాత్ర జరిపారు. గ్రామస్థులతో పాటు చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణ భక్తి కీర్తనలకు అనుగుణంగా భక్తులు నృత్యాలు చేయడం, లయ బద్ధంగా అడుగులు వేస్తూ తన్మయ్యత్వంలో మైమరచిపోయారు. హరేకృష్ణ హరేరామ అంటూ చిన్నారులు నినందించడం చూపరులను ఆకర్శించింది. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు



## జయాప జయాల పట్ల స్థిరత్వం కల్గివుండాలి

జహీరాబాద్, డిసెంబర్ 28)
పరాయణులైన భక్తులకు తాపములు ఎన్ని ఎదురైనప్పటికిని కలత చెందకుండా ఆత్మ స్థితిని కలిగి ఉంటారని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ప్రవచించారు. జహీరాబాద్ పట్టణం మహీంద్రా కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర మందిరంలో 187వ నగర సంకీర్తన రసరమ్యకరంగా సాగింది. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంకీర్తన కార్యక్రమం లో భక్తులు ప్రధాన వీధుల గుండా హరినామ సంకీర్తన చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమద్ భగవద్గీత సాంఖ్య యోగంలోని 56వ శ్లోకాన్ని ఉటంకిస్తూ ప్రభుజీ పై విధంగా వ్యాఖ్యానించారు. మనోకల్పిత భావాలను త్యజించి సదా కృష్ణ భక్తిలో లీనమైనవారిని ప్రశాంత నిశ్శేష మనోరథాంతరుడుగా పిలువబడుతారని చెప్పారు. జయాప జయాల యందు సదా ధీరుడిగా ఉండాలని ఆయన సెలవిచ్చారు. వీటన్నిటిని తన ఆధీనంలో ఉంచుకోవడానికి గాను కలియుగంలో ఉన్న ఒకే ఒక్క మహామంత్రం హరేకృష్ణ మహామంత్రమని సెలవిచ్చారు. ఈ మేరకు భక్తులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం నరసింహ ఆరతితో కార్యక్రమం ముగిసింది.

## ఎక్సైజ్ సి ఐ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి

జోగిపేట/ అందోల్)



రాష్టంలో మద్యం సేవించి అనేక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న తెలంగాణ రాష్ట్రంలో మద్యాన్ని అరికట్టడానికి ఉన్నటువంటి ఎక్సైజ్ శాఖలో మద్యా%శీ% షాపుల అమ్మకాన్ని ప్రోత్సహించిన సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య అన్నారు అయన ఈ సందర్బంగా మాట్లాడుతు నియోజకవర్గంలో గ్రామాలలో బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగ నడుస్తున్న వ్యాపారం లో దాన్ని అరికట్టవలసిన అదే శాఖకు చెందిన ఒక ఉన్నత అధికారి బెల్ట్ షాపులని ప్రోత్సహస్తూ మాట్లాడటం విడ్డురంగా ఉందిఅన్నారు.

## బెల్టు షాపులే గ్రామాలలో గుండెకాయ - ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి



జోగిపేట)
జోగిపేట్ ఆందోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బెల్టు షాపులో ప్రభుత్వానికి ఆదాయం మార్గాలని వాటిని కట్టడి చేసే ప్రభుత్వం ఎలా నడుస్తుందని ఎక్సైజ్ సిఐ మాట్లాడిన తీరు స్థానికంగా చర్చనీయమైంది. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లక్ష్మిసాగర్ గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన ఉప్పరి లక్ష్మణ్ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలని జోగుపేట ఎక్సైజ్ సాగర్ రెడ్డికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశాడు అయినా ఫిర్యాదుకు ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి స్పందించిన తీర్పు సర్పంచ్ అవ్వక్కయ్యాడు. మీరు సర్పంచ్ ప్రభుత్వం లో భాగం ప్రభుత్వానికి ఆదాయ మార్గాలుగా ఉన్న బెల్టు షాపులను కట్టడి చేస్తే ప్రభుత్వం ఎలా నడుస్తుందని ప్రభుత్వం రెవెన్యూ దెబ్బతీసినట్లేనని సిఐ సాగర్ రెడ్డి సర్పంచ్ కు సమాధానం ఇచ్చాడు. రెండేళు గా లక్ష్మి సాగర్ గ్రామంలో బెల్ట్ షాపులో లేవని సర్పంచ్ మాట్లాడుతుండగా సిఐ సాగర్ రెడ్డి ఫోన్ కట్ చేసి బదులు ఇచ్చారని అన్నారు.

## శ్రీ కాశమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యతిథిగా పాల్గొన్న మాజీ ఎం.పి బి బి పాటిల్

సదాశివ పేట)



సదాశివపేట పట్టణంలోని ప్రభు మందిర్ ఆలయం ప్రక్కన వెలసిఉన్న శ్రీ కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవము ఆదివారము రోజున స్థానిక 11 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వోదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా కాశమ్మ తల్లికి మహిళలందరూ కలిసి కళాశాల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, తదుపరి అమ్మవారికి అభిషేకము మరియు రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత భక్తులందరూ కలిసి అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని పురవీదుల గుండా డప్పు చప్పుళ్లతో, మేళతాళలతో ఊరేగింపు చేసి కాశమ్మ తల్లికి సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య తిథులుగా రాష్ట్ర మాజీ ఎంపీ బిబిపాటిల్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. తదుపరి రాష్ట్ర బి. జే పి. నాయకులు దేశ్ పాండే, తాజా మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ పట్టణ బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్, సుధాకర్, మోహన్ రెడ్డి, పురాన్ సింగ్, కల్పగూరి విజయ్, బల్లెం లక్ష్మయ్య, చిదానందం, ఎం. విజయ్ యాదవ్ ప్రవీణ్, పవన్ గౌడ్, విట్టల్, అంజి, మహిళలు ధనమ్మ, భారతమ్మ, రాజేశ్వరి, ఉష, మంజీర, అనురాధ, స్వరూప, పవిత్ర మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం..

### -మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకం..



మొగుడం పల్లి)
శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ దైవ జనులు ఎం జి రావు, బి. మోజెస్, ఎం అరుణ్ కుమార్, ఎం. జైపాల్, ఎం. సంపత్, సంసోన్ లు అన్నారు.ఆదివారం మొగుడం పల్లి మండలం పర్వతపూర్ గ్రామం ఎస్ డి ఎ చర్చి లో స్పెషల్ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొనివారు ముఖ్య అతిథిలు గా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు..క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సంఘ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలైనా ఇస్తాం కానీ కాలుష్య పరిశ్రమను రానివ్వం

న్యాల్కల్)
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో సర్పంచ్ అమినబి ఆధ్వర్యంలో ఆదివారం భారీ గ్రామసభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేయదలచిన 'శ్రీ ఆశా ఆల్డిహైడ్స్ అండ్ అడ్హెసివ్స్ ప్రైవేట్ లిమిటెడ్' పరిశ్రమను గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. వినాశకర రసాయనాలు:లి నెలకు 6000 టన్నుల ఫార్మాల్డిహైడ్ మరియు 3750 టన్నుల రెసిన్ల తయారీ వల్ల గాలి, నీరు పూర్తిగా విషతుల్యమవుతాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.



**ఆరోగ్య విధ్వంసం:**
ఫార్మాల్డిహైడ్ ఆవిర్ల వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, పిల్లల్లో మందబుద్ధి వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు.

**వ్యవసాయంపై దెబ్బ:** ఈ రసాయన పొగలు పంట ఆకులను కాల్చివేస్తాయని, పశువుల మరణాలకు కారణమవుతాయని, తద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు.

**నిశ్శబ్ద విధ్వంసం:**
ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా అత్యంత ప్రమాదకరమైన ఫినాల్, మెథనాల్ వంటి రసాయన పరిశ్రమను గ్రామంలోకి తీసుకురావడం నిశ్శబ్ద విధ్వంసమేనని మండిపడ్డారు.

**జనవరి 3న 'చలో' ప్రజాభిప్రాయ సేకరణ:**
రాబోయే జనవరి 3న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ లో మల్గి మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి, ముక్తకంఠంతో ఈ కాలుష్య పరిశ్రమను వ్యతిరేకించాలని గ్రామసభ పిలుపునిచ్చింది. ప్రజల ఆరోగ్యం మరియు భవిష్యత్తును పణంగా పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే సహించేది లేదని నేతలు స్పష్టం చేశారు. ఈ గ్రామసభలో సర్పంచ్ అమినబి కుమారుడు షౌకత్ అలీ, ఉపసర్పంచ్ మంగళ మామిడి, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ టి పి జె ఏ సిజిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ప్రతినిధి ఆర్. లక్ష్మి లతో పాటు డప్పూరి గ్రామ సర్పంచ్ కిరణ్ గౌడ్,గ్రామ ప్రముఖులు మారుతి, సంజీవరెడ్డి సిద్దన్న పాటిల్, దామరగిద్ద, అజిముద్దీన్, రాజు బడక, మహేష్ రెడ్డి బెల్లాపూర్, అనిల్ మల్గి, పాతల్ బోడి మొగులప్ప, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, భోజనాత్, హౌటీ మల్లప్ప మరియు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వినాశకర రసాయనాలు:** నెలకు 6000 టన్నుల ఫార్మాల్డిహైడ్ మరియు 3750 టన్నుల రెసిన్ల తయారీ వల్ల గాలి, నీరు పూర్తిగా విషతుల్యమవుతాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.
?ఆరోగ్య విధ్వంసం: ఫార్మాల్డిహైడ్ ఆవిర్ల వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, పిల్లల్లో మందబుద్ధి వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు.
?వ్యవసాయంపై దెబ్బ: ఈ రసాయన పొగలు పంట ఆకులను కాల్చివేస్తాయని, పశువుల మరణాలకు కారణమవుతాయని, తద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు.
?నిశ్శబ్ద విధ్వంసం: ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా అత్యంత ప్రమాదకరమైన ఫినాల్, మెథనాల్ వంటి రసాయన పరిశ్రమను గ్రామంలోకి తీసుకురావడం నిశ్శబ్ద విధ్వంసమేనని మండిపడ్డారు.
?జనవరి 3న 'చలో' ప్రజాభిప్రాయ సేకరణ:
?రాబోయే జనవరి 3న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ (%ూబఎశ్రీఱష ఎముతీఱఅస్త్ర%) లో మల్గి మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి, ముక్తకంఠంతో ఈ కాలుష్య పరిశ్రమను వ్యతిరేకించాలని గ్రామసభ పిలుపునిచ్చింది. ప్రజల ఆరోగ్యం మరియు భవిష్యత్తును పణంగా పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే సహించేది లేదని నేతలు స్పష్టం చేశారు.



## కంది మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానం చేసిన కంది ప్రభుత్వఉద్యోగులు

సంగారెడ్డి)
కంది గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇటీవల ఘన విజయం సాధించిన సర్పంచ్ ఉపసర్పంచ్ 14 మంది వార్డు మెంబెర్ లను కంది ప్రభుత్వ ఉద్యోగుల తరపున ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, సర్పంచ్ చిన్నసాయి శ్రీ రామ్ మాట్లాడుతూ మేధావులు ఐన ఉద్యోగులు కలిసి మమ్మల్ని సన్మానం చేయడం అభినందనీయం అన్నారు. గ్రామ అభివృద్ధికి సలహాలు ఇస్తే స్వీకరించి ముందుకు వెళతామన్నారు. గ్రామంలో విద్య వైద్య%శీ% పారిశుద్యానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అదేవిదంగా ఉప సర్పంచ్ ఎం డి అసద్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మేము ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పారు. వార్డు మెంబెర్స్ అందరు కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాల్గొన్న వార్డు మెంబెర్ లు కె. స్రవంతి,టి. వేణుసాయి రెడ్డి,ఎన్ పద్మారావు, బి. సంతోష ఎస్. సాయి గౌడ్ బి. భాస్కర్ గౌడ్ పి వెంకట సాయి వి. లక్ష్మి,కె మంజుల, ఎం డి చా%శీ%ద్ పాషా,ఎం డి హాజిబి, ఎం డి గౌస్ ఎం డి సాజియా మరియు ఉద్యోగులు పాల్గొన్నారు



# గల్ఫ్ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి.

హైదరాబాద్, డిసెంబర్ 28
తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026%-%27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ,గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి.టీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి.మహేష్ గౌడ్,మంత్రి వాకిటి శ్రీహరి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు,ఎల్.రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందంలో మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేంద్ర,రత్నగిరి వంశీ గౌడ్,వి.వసంత్ రెడ్డి,గజ్జెల అశోక్,చిట్ల మధు,తోట రమేష్, గొల్లపెల్లి సత్యం,బుర్ర తిరుపతి,రేణుక సయోల,మోత్కూరి నవీన్ గౌడ్,కొక్కుల నవీన్ నేత,సయ్యద్ మహబూబ్ లున్నారు. ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు,సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి.విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక,సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి.అలాగే 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం,అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. ప్రతి సంవత్సరం 'ప్రవాసి తెలంగాణ దివస్' నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. అలాగే ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజన విస్తరణ,హైదరాబాద్ లో సౌదీ,కువైట్ కాన్సులేట్ల ఏర్పాటు, వలస కార్మికుల హక్కులను కాపాడేలా కొత్త చట్టంలో మార్పులు చేయాలని కూడా కోరినట్లు సంఘాలు తెలిపాయి



## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి - హుగ్గేల్లీ గ్రామంలో నిరసన



జహీరాబాద్ డిసెంబర్ 28 ) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కు నీరుగారిచ్చే విధంగా పథకం పేరు మార్చి గాంధీ పేరు తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జహీరాబాద్ మండలం హుగ్గేల్లీ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బిజెపి చేస్తున్న కుట్ర ఉపాధి హామీ వేతనాలను సగంకు పైగా రాష్ట్రాలపై మోపే కుట్ర జరుగుతున్నందున అదే విధంగా జాతీపిత మహాత్మా గాంధీ గారి పేరును తొలగించే విధంగా జి రాంజీ జాతీయ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చి కుట్రలు చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పట్లోళ్ళ.నర్సింహారెడ్డి,గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,వార్డు సభ్యులు బాల్ రాజ్, నరేష్,నిఖిల్,సీనియర్ నాయకులు నర్సింహులు,రాజశేఖర్,పాండురంగారెడ్డి,అంజప్ప,మోహన్,సంజీవ్,సిద్దారెడ్డి,సతీష్,పప్పు సాగర్,అల్గి.రవి,కొనింటి రాములు,ఇంద్రారెడ్డి,వినోద్ మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరు మార్పును విరమించుకోవాలి

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.





పుల్కల్ (ప్రతినిధి)
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును గాంధీ పేరు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను సహించేది లేదంటూ ఆదివారం మండల కేంద్రం పుల్కల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఉపాది హామీ పేరులో గాంధీ పేరు లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు ఉందన్నారు. పేరు మార్పును వెంటనే విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో మండల స్థాయి నుంచి నియోజకవర్గం, జిల్లా,రాష్ట్ర స్థాయిలో నిరసనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, అంజయ్య,బోయిని శ్రీనివాస్, బచ్చ మొల్ల మాణిక్యం,కమాల్ రెడ్డి దుర్గయ్య, బచ్చ మొల్ల ఉదయ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు భూం రెడ్డి,నందికంటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన మాల సంఘం



నిజాంపేట్. డిసెంబర్ 28)
నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఆదివారం రోజున మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నస్కల్ గ్రామ మల పోచమ్మ గుడి ఆలయ ఆవరణలో ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి అంజమ్మ ఉప సర్పంచ్ దేవరాజు తోపాటు 9 మంది వార్డు మెంబర్లను మాల సంఘం కుల పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగిందని, పాలకవర్గం కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామంలోని ప్రతి వార్డులో సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలని తెలపడం జరిగింది, వీరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమొంటోల్లను అందజేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మార్గంలో సమానత్వంలో ఆలోచనలో ముందడుగు వేయాలని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా సమానత్వంతో గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షులు మన్నె రవి, దుబాసి పెద్ద సాయిలు, సంజీవ్ (డిబిఎఫ్) రాజ్యం, రాజు, నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్, మైసయ్య, బాల నర్స,నాగయ్య, జైలు, ప్రశాంత్, నాగరాజు, నరేష్, మాల కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి ద్వంద వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి

మనూర్)
జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మ గాంధీ పేరు ను తొలగిచెందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియ చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చింది. ఇట్టి కార్యక్రమ%శీ% నియోజవర్గ కేంద్రం పట్టణంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు నాయకులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నారాయణ్ ఖెడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గం మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు తెలిపారు . కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ . ఆధ్వర్యంలో జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ,ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, నూతన సర్పంచులు,సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిమండల గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఘన సన్మానం

కొత్తపల్లి, డిసెంబర్ 28(

కొత్తపల్లి మండలం లోని 6 గ్రామాల గ్రామపంచాయతీ ల కు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను మండల అధ్యక్షుడు దుర్గం అంజయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. ఆసిఫ్ నగర్ గ్రామం సారధి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం దుర్గం అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆరు గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రముఖ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ల ఫోరం కొత్తపల్లి మండల అధ్యక్షుడు దుర్గం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ కొత్తపల్లి మండల పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు తనను ఏకగ్రీవంగా ఆమోదించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు గ్రామ ప్రథమ పౌరులుగా ఉంటారని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమ అభివృద్ధి పై పని చేయాల్సి



ఉంటుందన్నారు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా నూతనంగా గెలుపొందినటువంటి సభ్యులందరికీ ఈ సందర్భంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. గ్రామంలో వార్డు సభ్యులకు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనట్లయితే వార్డ్ మెంబర్ల ఫోరం అండగా నిలుస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాల్లో వార్డు సభ్యులందరం ఐక్యంగా



గ్రామాల అభివృద్ధి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమానికి ఆరు గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా కొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ గౌడ్, కొండగట్టు దేవాలయ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వారాల నర్సింగంపటేల్, బద్దిపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండ మల్లేశం, బిజెపి సీనియర్ నాయకుడు దుర్గం జగన్ గౌడ్ కల్లుగీత కార్మిక



సంఘం రాష్ట్ర నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్యాల రాజ గౌడ్ ఆర్నకొండ మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి,ఆసిఫ్ నగర్ మాజీ సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ సుంకే రాజు,, ప్రజాసంఘాల నాయకుడు ఎలాగందుల ఉప సర్పంచ్ గసికంటి కుమార్, అసిఫ్ నగర్ వార్డు సభ్యులు దూలం సుధాకర్ గౌడ్ లతోపాటు 6 గ్రామాల ఉప సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ సభ్యులకు శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందని ప్రతి పౌరుడు విశ్వసిస్తున్నారు.**

**-స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన కాంగ్రెస్**

**-చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం**

కరీంనగర్, డిసెంబర్ 28

జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రత్యేక కేకును మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి కార్యకర్తలకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 1885లో స్థాపించబడిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి నేటికి 141 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశానికి స్వాతంత్రం సాధించాలనే లక్ష్యంతో ఏర్పడిన జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరోజు మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ లాంటి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ఆ పోరాటంలో పాల్గొనడంతో స్వాతంత్రం సిద్ధించిన సమయంలో దేశంలో చాలా గ్రామాలలో కనీసం కరెంటు లేని పరిస్థితి, ఒక గుండు సూది తయారు చేయలేని పరిస్థితుల్లో భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సారి దేశంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ దేశంలో జవహర్లాల్ నెహ్రూ గొప్ప దార్శనికతతో పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి ప్రాజెక్టులు, పరిశ్రమలు స్థాపించి, ఆహార భద్రతకు



సంబంధించి ఎన్నో ఆవిష్కరణలు జరగడం ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు స్థాపించడం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అయ్యింది.అలాంటి కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి అనేక మతతత్వ శక్తులు, ప్రాంతీయ శక్తులు ఎన్ని కుట్రలు పన్నినా 141 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొని వారి గుండెల్లో నిలిచిపోయింది. దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నారు, కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహిస్తున్నారు, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి భారతీయుడు విశ్వసిస్తున్నారని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, ఆరేపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, మడుపు మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మల్యాల సుజిత్ కుమార్, చర్ల పద్మ, వెన్నం రజిత రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, మహమ్మద్ అజీమ్, ములకల ప్రవీణ్, మునిగంటి అనిల్, కల్వల రామ్ చందర్, వంగల విద్య సాగర్ ,సరీళ్ల రతన్ రాజు, దన్ను సింగ్, వరాల నరసింగం, కుంభాల రాజకుమార్, ఆమీర్, కోల గాని అనిల్, సిరిపురం నాగ ప్రసాద్, గంగుల దిలీప్,మేకల నరసయ్య,శ్రీనివాస్, కుర్ర పోచయ్య,నాగుల సతీష్,మాదాసు శ్రీనివాస్, షబానా మహమ్మద్ అనీఫ్, దండి రవీందర్,బుధవారపు శ్రీకాంత్, హసీనా, పోరండ్ల రమేష్, బత్తిని చంద్రయ్య గౌడ్, కూన దామోదర్, ఫజల్, శిల్ప, ఊకంటి రవీందర్ రెడ్డి, పర్వత మల్లేశం, బాసెట్టి కిషన్, శ్రీరాముల రమేష్, హైమద్, కొండా హరీష్, రాచర్ల పద్మ, ఇమ్రాన్, ఎస్.కె మహమ్మద్, అందేశంకర్, ముల్కల కవిత యోనా, బత్తుల రాజకుమార్, అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రియాంక గాంధీని నియమించాలి

**-ప్రియాంక గాంధీ సంఘటన సమిధన్ కోఆర్డినేటర్ జాగిరి వెంకటేష్**



బోయినపల్లి, డిసెంబర్ 28( -జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రియాంక గాంధీని నియమించాలనిప్రియాంక గాంధీ సంఘటన సమిధన్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ జాగిరి వెంకటేష్ కోరారు. ప్రియాంక గాంధీ ని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించాలని ఫ్యాక్స్ ద్వారా రాహుల్ గాంధీకి వినతి చేసినట్లు అయన తెలిపారు

# గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నిరసన

కరీంనగర్, డిసెంబర్ 28(

జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొత్తపల్లి మండలం ఎల్లందల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నిమ్మల అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని



తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,ఎల్లందల్ ఉప సర్పంచ్ దేశికంటి కుమార్,గ్రామశాఖ అద్యక్షుడు ఆరే మల్లేశం,మాజీ ఎంపీటీసీ మంద రమేష్,జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షులు గుండా మల్లేశం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనాల అశోక్ వార్డు సభ్యులు జెట్టి సత్యనారాయణ,చిన్న మల్లేశం,గుండా మల్లయ్య,వంగ కొమురెల్లి,మంగళపల్లి అనిల్,దశికంటి రాజేందర్,బోనాల పద్మ పరుశరామ్,బోనాల లావణ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండేపల్లి సర్పంచ్‌కి రిటైర్డ్ జడ్జి చిరు సత్కారం

సిరిసిల్ల, డిసెంబర్ 28(

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన గధగోని సాగర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం రోజున రిటైర్డ్ జడ్జి కొత్తపల్లి జనార్ధన్ గౌడ్ హైదరాబాద్ నూతనంగా ఎన్నికైన మండెపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ ని శాలువా తో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువకుల తో సాధ్యమని గ్రామంలో ముందు ముందు నిత్యం ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచనలు ఇచ్చారు. నిత్యం గ్రామంలో విద్యార్థులకు యోగా, ధ్యానం, ప్లాస్టిక్ నిషేధం, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ప్రజా సౌకర్యాలు కల్పించాలని పలు సూచనలు తెలిపారు

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాజన్న జిల్లా బీసీ సర్పంచులకు ఘన సన్మానం

**బీసీల హక్కుల సాధనకు బీసీ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ముందుండి బీసీ ఉద్యమాన్ని నడిపించాలి!**

**బీసీ రిజర్వేషన్ల సాధనలో వెనుకడుగు వేసేది లేదు! జనాభ దామాషన బీసీలకు కోటా-వాటా కేటాయించాల్సిందే!**

**బీసీ రిజర్వేషన్ల సాధనకై ప్రాణాలర్పించిన బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావేశం ఘనంగా నివాళులు అర్పించారు.**

వేములవాడ, డిసెంబర్ 28(

రాజన్న సిరిసిల్లా జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆదివారం మున్నూరు కాపు సంఘ భవనంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షతన సర్పంచులను ఘనంగా కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు,మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్, బోప్ప దేవయ్య,కూరగాయల కొమురయ్య,మారం కుమార్ లు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం కంటే ముందుగా ఇటీవల బీసీ రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ,బీసీ రిజర్వేషన్లు అమలు కావొమోనన్న బెంగతో,నిరాశ,నిస్పృహతో పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతి అయిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ, బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావేశం మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం కొండ దేవయ్యమాట్లాడుతూ,రాజన్న సిరిసిల్లా జిల్లాలో మొత్తం 260 సర్పంచులకు గాను 120 మంది బీసీ సర్పంచులు గెలువడం అందులో బీసీలకు 56 స్థానాలు రిజర్వ్ చేస్తే,జనరల్ స్థానాల్లో 64 మంది సర్పంచులు గెలుపొందడం బీసీల్లో వచ్చిన ఐకృత,రాజకీయ చైతన్యమేనని,రాష్ట్రంలో 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 2,275 బీసీలకు రిజర్వ్ చేయగా,జనరల్ స్థానాల్లో 2,738 స్థానాలను గెలుచుకుని,మొత్తం 5,013 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర బీసీ వర్గాలకే గర్వకారణమని అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ,బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై ,బీసీల ఐక్యతకై,బీసీలు సంఘటితంగా ఉండి బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా,విద్య,ఉద్యోగ,ఉపాధి పరంగా పలు రిజర్వేషన్లలో,ప్రమోషన్లలో హక్కుల సాధనకై పోరాటాలు చేయుటకు గాను, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీలను వేసి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేపట్టు చున్నామని,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురికి సభ్యత్వాన్ని అందించడం జరిగిందని నరేందర్ అన్నారు. జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ ,బీసీ సంఘం జిల్లా నేత,మారం కుమార్ బీసీ సంఘం జిల్లా నేత పలువురు బీసీలు ఐక్యంగా ఉండాలని ఐక్యమాత్యమే మహాబలమని,బీసీల పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదని,బీసీ సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న పోరాటం అన్నారు.

సన్మాన కార్యక్రమంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు తీగల శేఖర్ గౌడ్, గుజ్జె శివరాం, కందుకూరి రామా గౌడ్,కొండ కనుకయ్య,లింగం పెల్లి దేవయ్య, చింతలకోటీ రామస్వామి గౌడ్, ఇల్లందుల వెంకటేష్,మైలారం రాము,బుర్ర దశ గౌడ్,పినిశెట్టి శేఖర్,ముద్రకోలా వెంకన్న,ఉయ్యాల భూమయ్య గౌడ్, ముద్రకొల హీలపతి,కుంభం రవీందర్,జవ్వాజి అంజయ్య,తూమ్ రాజు, కోరుధాల తిరుపతి,బుర్ర లక్మిరాజం సర్పంచ్ అనుగుల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ల లో పార్టీ పతాకాల ఆవిష్కరణ

**పార్టీ జెండాలను ఆవిష్కరించిన కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

కరీంనగర్, డిసెంబర్

కరీంనగర్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ల లోకాంగ్రెస్ పార్టీ జెండాలను కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమా ఆవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాతూ140 సంవత్సరాల క్రితం భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన సమయంలో 72 మంది మేధావులతో కూడిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారుబొంబాయిలో బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమ్ నేతృత్వంలో 72 మంది మేధావులను పిలిపించి డబ్ల్యూ సి బెనర్జీ అధ్యక్షతన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ని ప్రకటించారని తెలిపారుమహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, మాలవ్య, దాదాబాయి నౌరోజీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మూలాన అబ్దుల్ కలాం ఆజాద్ తదితర స్వాతంత్ర సమరయోధులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. భారతదేశ స్వతంత్ర్యం కాంగ్రెస్ పార్టీ పోరాటాల ద్వారానే సిద్ధించిందని విషయాన్ని దేశ ప్రజలు గుర్తుంచుకోవాలి. దేశంలో అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు, మహిళల హక్కుల కోసం పోరాటాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని అన్నారుప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు.వారి అడుగుజాడల్లో తామంతా నడుస్తూ పార్టీ అభివృద్ధికై పాటుపడుతున్నామన్నారు.కరీంనగర్ పట్టణంలోని డివిజన్ నెంబర్ 2లో కొలగాని అనీల్ ఆధ్వర్యంలోడివిజన్ నెంబర్ 3లో మాజీ కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నేత మూల రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆకార భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ డివిజన్ లో గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలోడివిజన్ నెంబర్ 9 మాజీ కార్పొరేటర్ భూమయ్య ఆధ్వర్యంలో, డివిజన్ నం 30 లో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 16 లో బొమ్మ ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో, 14వ డివిజన్ 15 డివిజన్ మడుపు మోహన్, శ్రావణ్ నాయక్ కంకణాల అనిల్ ఆధ్వర్యంలో డివిజన్ నెంబర్ 43 పూనా అనిల్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 64 అధ్యక్షుడు హైమద్ అలీ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 25 గంట కళ్యాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 5 భాష ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 6 కపిల్ మాధవ్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 31 ఖాదర్ షా ఖాన్ ఆధ్వర్యంలో, డివిజన్ నెంబర్ 59 మాజత్ 33 విక్రమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరిగింది.

# పల్లె పండగ...

# ప్రగతి మెండుగా



## - "పల్లె పండుగ 2.0"లో భాగంగా సి.సి. డ్రైన్ పనులకు శ్రీకారం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి







– డెంకాడ:

నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగ డెంకాడ మండలంలోని ఆకులపేట పంచాయతీలో నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి పర్యటించారు. "పల్లె పండుగ 2.0" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సి.సి. డ్రైన్ (మురుగు కాల్వ) పనులకు ఆమె భూమి పూజ చేసి, పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే 'పల్లె పండుగ' ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామ స్వరాజ్యమే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశయమని ,దీనిలో భాగంగానే గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలకి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్డీయే కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగా ఆశయాలు సాధిద్దాం- ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పేద ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శ నేత వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగ 37 వర్ధంతి సందర్భంగా స్థానిక గొల్లగూడెం, పోలీస్ ఐలాండ్ సెంటర్ల లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వద్దకు ఏదైనా సహాయం కోసం వచ్చిన వారి కులం,మతం, ప్రాంతం ఏమీ చూడకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు. రాజకీయ నాయకులకు ఆదర్శవంతమైన నేతగా వంగవీటి మోహన రంగా సుస్థిర స్థానం సంపాదించారన్నారు. నిరంతరం బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తూ వారి కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన మహానాయకుడు మోహన్ రంగ అని అన్నారు. రంగా చూపిన మార్గం అనుసరిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, జన సైనికులు మాకా శ్రీనివాస్, పుల్లా బాబి, మెరుగు రాజు గోపాల్,పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య, రామ లక్ష్మణ్, ఎగ్గిన నాగబాబు బొడ్డు సాయి బాబా, వంగవీటి మోహన్ రంగా అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### -అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదేశం

తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలో పలు ప్రాంతాలలో అధ్వానంగా ఉన్న రహదారుల పునర్నిర్మాణ పనులు ఒకలాగా మొండి పెడితే వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న రహదారులను పొంద రోడ్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎఫ్ సి ఐ కాలనీ రోడ్ నెంబర్ 6 ఎదురుగా ఉన్న బాబుకి పంది రోడ్డు నుంచి బ్రాందీ షాప్ మీదుగ హిందూ స్మశాన వాటిక నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారిని, సచ్చితే నగర్ చెత్త రోడ్ లో పంపులు చెరువు సమీపంలో ఉన్న అపార్ట్మెంట్ వెళ్లే రహదారి తో పాటు మరికొన్ని రహదారులను ఆయన పరిశీలించారు. వీటిని పునర్మించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆయన కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులు నాయకులతో చర్చించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తికావడానికి సుమారు రెండు కోట్ల రూపాయల నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కోరతానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, కోటమ నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన రఘు, తోట రాజా, పైబోయిన వెంకటరామయ్య, పిడుగు రామ్మోహన్, రామ్ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, నల్లగంచి రాంబాబు, గుండుమోగుల సురేష్, ఎన్వి సత్యనారాయణ పాల్గొన్నారు.



## సృజనాత్మకతలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడీ

తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మన్ కి బాత్(మనసులోని మాట) ద్వారా దేశం మారుమూలల్లో ఉన్న కళా సాంస్కృతిక, క్రీడా,శాస్త్ర సాంకేతిక రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ బాధ్యులు ఈతకోట భీమశంకరరావు( తాతాజీ) కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ 129 వ ప్రసార కార్యక్రమం ఆదివారం ఉదయం అయన నివాసంలో నిర్వహించారు. 129 నెలలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోనే వివిధ మారుమూల ప్రాంతాల లలో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న కళా సాంస్కృతిక పారిశ్రామిక వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల వారిని ఈ కార్యక్రమాల ద్వారా స్పృశించి వారికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి వృత్తి వ్యాపార పారిశ్రామిక ఉత్పత్తులను నలుమూల అందేలా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. తద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, వారి ఉత్పత్తులకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. విద్యార్థులు యువత తో పాటు అందరూ ఈ కార్యక్రమాన్ని ప్రతినెల వీక్షించి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఓ బి సి మోర్చ కాకినాడ జోనల్ ఇన్చార్జి అయిన బాలకృష్ణ మాట్లాడుతూ మన్ కి బాత్ కార్యక్రమం వేదికగా దేశంలోని మారుమూల ప్రాంతాలలో సైతం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలు, కళా సాంస్కృతిక, వ్యవసాయ,పారిశ్రామిక శాస్త్ర సాంకేతిక రంగాల వారిని గుర్తించి వారి వివరాలను సేకరించి వారి ప్రతిభను వెలికి తీసి చేయూతనిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ప్రతి నెల ఆఖరి ఆదివారం ప్రసారమయ్యే ప్రధాని నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. సృజనాత్మకత, వివిధ రంగాల్లో ప్రతిభ పాటు వాళ్ళు కలిగిన వారికి గుర్తింపునిచ్చి పద్మశ్రీ అవార్డులను సైతం ఇచ్చి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడో మార్మూలో ఉన్న ప్రతిభ సృజనాత్మకత కలిగిన వివిధ రంగాల వారికి ఈ కార్యక్రమం ద్వారా మంచి గుర్తింపు ప్రోత్సాహం ప్రభుత్వ సహకారం లభిస్తున్నాయని కొనియాడారు. ప్రజలకు తెలియని అనేక విషయాలు ఈ కార్యక్రమాల ద్వారా తెలుస్తున్నాయన్నారు. తాడేపల్లిగూడెం 21వ వార్డు 116, 121, 122 పోలింగ్ బూత్ లకు సంబంధించి మన్ కి బాత్ ప్రసారం మహా గాంధీ శక్తి కేంద్రంలో జరిగింది బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఈతకోటి తాతాజీ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలు మారుమూలకొండ ప్రాంతాల్లో సైతం మంచి ప్రతిభ పాట వాలు కలిగిన కళాకారులు సామాజిక కార్యకర్తలు, చేతివృత్తులు, కళాకృతులు తయారు చేసే వారిని గుర్తించి వారికి ప్రోత్సాహం అందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. వారి ఉత్పత్తులు దేశంలోనే కాకుండా విదేశాల్లో మార్కెటింగ్ జరిగేలా సహకారం లభిస్తుందన్నారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా మాట్లాడుతూ యూదా ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ తో పాటు పలు ఔషధాలను మందుల దుకాణాల్లో తెచ్చుకుని యథేచ్ఛగా వాడటం ప్రమాదకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయాన్నిమన్ కి బాత్ లో ప్రస్తావించిన సంగతిని గుర్తు చేశారు. తప్పనిసరిగా వైద్యుల సలహాతోనే ఆరోగ్య సమస్యలకు మందులను వినియోగించాలని సూచించారు. దేశం మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులను ప్రధాని మన్ కి బాత్ ద్వారా గుర్తించి వారికి ప్రోత్సాహాన్ని చేయూతను అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ఈ






కార్యక్రమాన్ని వీక్షించి దేశంలో జరుగుతున్న విషయాలను ప్రతిభావంతులకు క్రీడాకారులకు కళాకారులకువ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలకు కు లభిస్తున్న ప్రాధాన్యత ప్రోత్సాహకాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లిఓబిసి మోర్చా జోనల్ ఇన్చార్జి అయినం బాలకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, ఆత్మ నిర్భర భారత్ జిల్లా కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, బూత్ ఇన్చార్జ్ సీతాళం విజయకుమార్, మహిళా మోర్చా నాయకురాలు మండలం ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి పాల్గొన్నారు.



# రైతుల ప్రయోజనాలే నూతన పాలకవర్గం పరమావధి కావాలి : ప్రత్తిపాటి

- గుంటూరు మిర్చి యార్డ్ నూతన ఛైర్మన్ కు మాజీమంత్రి ప్రత్తిపాటి సూచన.
-ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా సమావేశమైన కుర్రా అప్పారావు.
- తొలిసారి చిలకలూరిపేట ప్రాంతానికి యార్డ్ ఛైర్మన్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి, కుర్రా.







చిలకలూరిపేటఅక్షర విజేత
రాష్ట్ర మిర్చి రైతుల ప్రయోజనాలు, క్రయవిక్రయాల్లో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మిర్చి క్రయవిక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కూటమిప్రభుత్వానికి రైతాంగంలో మంచిపేరు వచ్చేలా పనిచేయాలని ప్రత్తిపాటి నూతన ఛైర్మన్ కు సూచించారు. గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా నియమితులైన కుర్రా అప్పారావు శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసి, మర్యాదపూర్వకంగా ఆయనతో సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అప్పారావును సన్మానించి, అభినందించిన ప్రత్తిపాటి, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా యార్డ్ కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు.

గత ప్రభుత్వంలో రైతుల యార్డుకు వెళ్లడానికే భయపడ్డారు..

గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు, అవినీతి వ్యవహారాలకు కేంద్ర బిందువుగా మారిన మిర్చియార్డుకు వెళ్లడానికే రైతులు భయపడ్డారని, తమ పంటఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి కూడా కమీషన్లు చెల్లించాల్సిన దుస్థితి ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. పాదర్శక, ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వంలో ఎలాంటి మోసాలు, సమస్యలు లేకుండా రైతుల్లో చెరగని ముద్రపడేలా నూతన పాలకవర్గం తమ పనితీరుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు ప్రతి రైతూ గర్వంగా ఇది మా యార్డ్.. మా ప్రభుత్వం అనుకునేలా నూతన పాలకవర్గం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నదాత ప్రయోజనాలే పరమావధిగా కొత్త పాలక వర్గం వినూత్నసంస్కరణలు చేపట్టాలని సూచించారు. గతంలో మన్నవ సుబ్బారావు హయాంలో రైతులకు ఉపయోగపడేలా, కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వ ఆశీస్సులతో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా వివాదరహితుడు, రైతుపక్షపాతి అయిన కుర్రా అప్పారావు నియామకానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు , జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొండ్రుగుంటూ శ్రీను, గంగా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పిల్లి కోటేశ్వరరావు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం బలం.. ధైర్యం.. తరగని ఆస్తి కార్యకర్తలే : ప్రత్తిపాటి

- కూటమిప్రభుత్వ పాలన ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష అయితే.. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే రాక్షసమూకకు రామబాణమని చాటి చెప్పండి.
- కష్టసుఖాల్లో అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం కార్యకర్తలకు భయం లేదు.
- ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి, వారితో ఉల్లాసంగా గడిపిన ప్రత్తిపాటి.





చిలకలూరిపేట అక్షర విజేత
తెలుగుదేశంపార్టీ బలం.. ధైర్యం.. తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత, విధేయతలకు వారు ప్రతిరూపాలని, వారి తెగువ, పనితీరే కష్టకాలంలో పార్టీని ప్రజలకు చేరువ చేసింద ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమైన ప్రత్తిపాటి.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో మంచి పనితీరు కనబరిచిన 40 మంది పసుపు సైనికులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ..
కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష వంటిదని, అలానే పరిస్థితుల్ని బట్టి.. ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, జనసంక్షేమాన్ని అడ్డుకునే రాక్షసమూకను తుదముట్టించే రామబాణం కూడా అవుతుందన్నారు.

**పార్టీ బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే**

యువనేత, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తున్నారని, పార్టీ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించే ఒకరిద్దరిపై కాస్త కరుకుదనంగా వ్యవహరించినా, ఆయన అందరికి న్యాయమే చేస్తాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం ఏపీని తప్పకుండా ప్రపంచం గర్వించేస్థాయిలో నిలుపుతుందని, అప్పుడు ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మరీ గర్వపడొచ్చన్నారు. తెలుగుదేశం బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే అన్న ప్రత్తిపాటి.. వారు నిరాశగా, నిరాసక్తితో ఉండటం ప్రజలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకులు దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కార్యకర్తలు.. అధికారంలోకి వచ్చాక కొంత అసంతృప్తికి గురై అలకబూనారని, అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం, ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ ఆటుపోట్లు.. ఒడిదుడుకులు.. కుట్రలుకుతంత్రాలు.. గెలుపోటముల్ని తట్టుకొని నిలబడటానికి కారణం కార్యకర్తల పనితీరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**పేరుపేరునా అభినందన.. అందరితో ఫోటోలు..**

సూపర్ -6 సహా ఏడాదిలో మన మంచి ప్రభుత్వం అమలుచేసిన, చేయని హామీల్ని ప్రజలకు చేరువ చేశారని, సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రజలకు చేరువైన విధానం మున్ముందూ కొనసాగాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి.. అందరితో విడివిడిగా ఫోటోలు దిగి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రంగా ఆశయాలు సాధిద్దాం- ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పేద ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శ నేత వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగ 37 వర్ధంతి సందర్భంగా స్థానిక గొల్లగూడెం, పోలీస్ ఐలాండ్ సెంటర్ల లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వద్దకు ఏదైనా సహాయం కోసం వచ్చిన వారి కులం,మతం, ప్రాంతం ఏమీ చూడకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు. రాజకీయ నాయకులకు ఆదర్శవంతమైన నేతగా వంగవీటి మోహన రంగా సుస్థిర స్థానం సంపాదించార న్నారు. నిరంతరం బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తూ వారి కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన మహానాయకుడు మోహన్ రంగ అని అన్నారు. రంగా చూపిన మార్గం అనుసరిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, జన సైనికులు మాకా శ్రీనివాస్, పుల్లా బాబి, మెరుగు రాజు గోపాల్,పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య, రామ లక్ష్మణ్, ఎగ్గిన నాగబాబు బొడ్డు సాయి బాబా, వంగవీటి మోహన్ రంగా అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెండింగ్ క్లైయిమ్‌లు పరిష్కరిస్తా

## -కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములను త్వరలో పరిష్కరిస్తామని బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) హామీ ఇచ్చారు. సంక్రాంతికి భవననిర్మాణ కార్మికులకు శు భవార్త చెబుతామని వలవల బాబ్జీ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి నాయకులు బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) ను ఆయన కార్యాలయంలో కలిసి పెండింగు క్లెయిములను పరిష్కారం చేయాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని అందచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డులో గత ఐదేళ్లుగా దాదాపు 46 వేల క్లెయిములు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇచ్చిన హామీ ఇంకా అమలు కాకపోవడంతో కార్మికులు ఆవేదన చెందుతున్నారని వారు తెలిపారు. ఈ విషయమై తమ సంఘం తరపున మంత్రులకు, అధికారులకు ఎన్నో వినతిపత్రాలు అందచేశామని గుర్తు చేశారు. వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ గా నియమితులు అయ్యాక వలవల బాబ్జీ పెండింగు క్లెయిముల పరిష్కారం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని కూడా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా క్లెయిముల సొమ్మును వెంటనే విడుదల చేసేటట్లు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకుల వినతికి వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) సానుకూలంగా స్పందించారు. తానూ, కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్ పెండింగు క్లెయిముల సమస్య పరిష్కారం కోసం చేస్తున్న కృషి కొలిక్కి వచ్చిందని, జనవరి మొదటివారంలో మరోసారి ఉన్నతాధికారులతో సమావేశం కానున్నామని , దాంతో సమస్య కొలిక్కి రానున్నదని, సంక్రాంతికి భవననిర్మాణ కార్మికులకు శుభవార్త చెబుతామని వలవల మల్లికార్జునరావు ( బాబ్జీ) వివరించారు. వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ ను కలిసిన వారిలో పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, ప్రధానకార్యదర్శి
పోలిరాతి ఆదినారాయణ,
ఆర్గనైజింగ్ కార్యదర్శి మైలవరపు శ్రీరాం బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వడ్డాది రామకృష్ణ,
అత్తిలి భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు సంకు పోతురాజు , కార్యదర్శి పువ్వల శ్రీనివాస్, నరసాపురం భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు పోతురాజు రామకృష్ణ, వీరవాసరం భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు బండి శ్రీను , కార్యదర్శి సిరాపు లక్ష్మీనారాయణ
తాడేపల్లిగూడెం ఏరియా యూనియన్ కార్యదర్శి అత్తిలి బాబి, కోశాధికారి కోడే సాయి బాలాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు
నూకల నాగేంద్ర ఉన్నారు.



# పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

## -అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదేశం



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలో పలు ప్రాంతాలలో అధ్వానంగా ఉన్న రహదారుల పునర్నిర్మాణ పనులు ఒకలాగా మొండి పెడితే వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న రహదారులను పొంద రోడ్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎఫ్ సి ఐ కాలనీ రోడ్ నెంబర్ 6 ఎదురుగా ఉన్న బాబుకి పంది రోడ్డు నుంచి బ్రాందీ షాప్ మీదుగ హిందూ స్మశాన వాటిక నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారిని, సచ్చితే నగర్ చెత్త రోడ్ లో పంపులు చెరువు సమీపంలో ఉన్న అపార్ట్మెంట్ వెళ్లే రహదారి తో పాటు మరికొన్ని రహదారులను ఆయన పరిశీలించారు. వీటిని పునర్మించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆయన కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులు నాయకులతో చర్చించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తికావడానికి సుమారు రెండు కోట్ల రూపాయల నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కోరతానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, కోటమ నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన రఘు, తోట రాజా, పైబోయిన వెంకటరామయ్య, పిడుగు రామ్మోహన్, రామ్ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, నల్లగంచి రాంబాబు, గుండుమోగుల సురేష్, ఎన్వి సత్యనారాయణ పాల్గొన్నారు.

